# ఆత్మకై పాత్ర నామాని

పోలాప్రగడ సత్యనారాయణమూర్తి

ప్రొఫెసర్ మూర్తి ఆనందానికి అవధులు లేవు. అతను ఇన్ని ఏళ్ళుగా చేస్తూ వచ్చిన సాహిత్య కృషికి ఫలితం ఈనాటికి లభించింది. ఇంక దీంతో అతని కీర్తి కస్తూరిలా యావద్భారతం వ్యాపించవచ్చు. ఏమో దేవుడు చాలా మేలు చేస్తే అంతర్జాతీయ....

అతనికి గాలిలో తేలిపోతున్నంత హాయిగా ఉంది. ఈ సంతోషాన్ని మనస్సులో ఎలా దాచుకోవడం? పదిమందితోటీ కలిసి పంచుకుంటేనేకదా సంతోషానికి విలువ! మరి అందరూ ఇంకా రారేం తనని అభినందించడానికి? వాళ్ళంతా రేడియోలో ప్రొద్దుటి వార్తలు వినలేదా అందరి మాట అలా ఉంచు. ప్రకాశరావు మాటేమిటి? ఎంతో ముఖ్యమైన స్నేహితుడు కదా తనకి? ఈ వార్త వినగానే ఎగిరి గంతేసి రావొద్దూ?

ప్చ్! ఏవిటో మన తెలుగువాళ్లెప్పుడూ ఇంతే! తమ వాడొకడు గొప్పవాడైతే వాడిని ఎలా గౌరవించుకోవాలో తెలియదు. ఇలాంటి విషయాల్లో బెంగాలీలు అంటావ్? ఓహ్! ఆరోజున బి. బి. సి.లో రవీంద్రనాథ ఠాగూర్‌కి నోబెల్ ప్రైజు వచ్చిందని చెప్పడం తరవాయి, పూలహారాలు పుచ్చుకుని ముప్పై వేలమంది ఊరేగింపుగా ఎలా అతని ముంగిటకివచ్చి వాలారు?

అదీ సాహిత్య ఆరాధన అంటే! కవిని గౌరవించడం అంటే అలాఉండాలి.... అబ్బే!

ప్రొఫెసర్ మూర్తి, ఇలా ఎవరేనా తనని అభినందించడానికి వస్తారేమో అని ఎదురుచూసి, ఎదురుచూసి చివరకి నిస్పృహతో పడకకుర్చీలో నడుం వాల్చాడు. రెక్కలు వచ్చిన పక్షిపిల్లలా మనస్సు ఎక్కడెక్కడో విహరిస్తోంది-ఆలోచనలు-తెగ ఆలోచనలు, దూరతీరాల ఉన్న ఏ దివ్యసీమలవేపో, ఎప్పుడూ చూడని ఏ ఆనంద ధామాలవైపో మనస్సు హాయిగా తీయగా.... అలా.... మెత్తగా.... తే...లి... పో.... తూ....

* * *

"హలో ప్రొఫెసర్ మూర్తి! కంగ్రాట్యులేషన్స్!"

కుర్చీలోంచి లేస్తూ "ఎవరూ? ప్రకాశమా? రా! రా! ఏవిటి ప్రొద్దుటే ఇలా కొట్టుకొచ్చావ్?" అన్నాడు మూర్తి.

"అదేవిటి బ్రదర్! నీకింత గొప్ప గౌరవం లభించిందని విన్నాక స్వయంగా వచ్చి అభినందించకుండా ఆగ గలనా?" అన్నాడు ప్రకాశం. ఇద్దరూ చెరో కుర్చీలోనూ కూర్చున్నారు.

మూర్తి నవ్వుతూ "అప్పుడేఈసంగతి నీదాకా వచ్చిందన్నమాట:" యధాలాపంగా ప్రశ్నించాడు.

"ఒక్క నాకు తెలియడ మేమిటి? ఊరంతా పెద్ద తిరునాళ్ళయిపోతే! ఎవర్ని చూసినా నిన్ను పొగిడేవారే! ఎవరి చేతులో చూద్దాం అన్నా నీ నవలే!"

ఆశ్చర్యంగా, "ఏవిటీ? ప్రజలంతా నా 'సాగర మథనం' నవల కొని చదువుతున్నారా? నిజంగా? బుక్ సెల్లర్ భూషణం మొన్న కనిపించి; అయ్యా అర్నెల్లక్రితం తెప్పించిన అరవై కాపీలూ అమట్టునే ఉండిపోయాయి అంటూ ఏక ఇదయ్యాడు అన్నాడు మూర్తి.

"అది ఆరోజు మాట - ఇవాళ? కొట్లో ఒక్క కాపీలేదు. నీ సాగరమథనం నవలకి అకాడమీ ప్రైజు వచ్చిందని అలాప్రొద్దుట రేడియోలో వినడం ఏమిటి ఇలా ఊరు అశేష జనం వెళ్ళి వాడి కొట్టుమీదపడడం ఏమిటి? అరగంటలో అయిపోయాయి అరవై కాపీలూను. మిగిలినవాళ్ళకి తెల్లారే లోగా కాపీలు తెప్పించి ఇస్తానని హామీ ఇచ్చి ఒప్పించి ఇళ్ళకి పంపించేటప్పటికి వాడితాడు తెగింది తెల్సా?"

మూర్తి ఉత్సాహంగా, 'నిజంగా?" అంటూ ప్రకాశం ముఖంలోకి చూశాడు. "అ.... నేను పెద్ద రికమెండేషన్ మీద ఒక కాపీ సంపాదించే టప్పటికి గగనం అయింది. అలా చేతిలోకి పుస్తకంరావడం ఏవిటి ఇలా గడగడా చదివేయడం ఏమిటి, నీ దగ్గరికి పరిగెత్తుకుని రావడం ఏవిటి అంతా నిముషాల మీద జరిగిపోయిందనుకో!"

"అదేవిటి? నువ్వు నా నవల ఇంత క్రితం చదవలేదా? అప్పుడో కాపీ నీకు ఇచ్చా ననుకుంటాను."

"ఇచ్చావనుకో బ్రదర్.... అది పిల్లలు ఇంట్లో ఎక్కడో పడేశారు .... అ.... అది సరేకాని.... ఎంత గొప్ప నవల రాశావు మూర్తీ!" ప్రకాశం మాటలకి మనస్సులో

ఏంతగానో సంతోషించి పైకి మాత్రం "ఏం అలా అంటున్నావ్?" అన్నాడు మాటలో నిర్లిప్తత కనపరుస్తూ— "అది కాదయ్యా .... ఆ రచనా విధానం ఏవిటీ? ఆ వర్ణన ఏవిటీ? ఆ దుష్టపాత్ర...అదే ... ఆ విరూపాక్షుడు....ఆ పాత్ర సృష్టి ఏవిటీ? ఆ విరూపాక్షుడి పాత్ర తలుచుకుంటే నాకు ఇప్పటికీ భయంతో ఒళ్ళు గగుర్పొడు స్తోంది."

"అంత భయంకరంగా ఉన్నాడా నా విరూపాక్షుడు?"

"భయం అని నెమ్మదిగా అంటున్నావా హడలి ఛస్తూంటే అకారణంగా పసిపిల్లల పీకలు మలిపేసి వాళ్ళ మరణ వేదనతో ఆక్రందన చేస్తూంటే అమర సంగీతం వింటున్నట్లు ఆనందిస్తాడేవిటీ? అసలా పాత్ర మనస్తత్వం ఏమిటయ్యా? కాదని భార్యని పెడమార్గాన తనే పెడ్తాడూ? ఆమె పతనం కావడానికి కావలసినఅవకాశాలన్నీ తనే కల్పిస్తాడూ? తీరా ఆమె పతనం అయ్యేక "నువ్వు కులటవు - నా యింట్లో ఉండడానికి వీలులేదు" అని వెంటి వేస్తాడూ? ఏవిటయ్యా ఇది? తలుచుకుంటే వీడు మనిషా రాక్షసా అనిపిస్తోంది."

"నా పాత్ర నిన్ను అంతగా కదిలించిందా?" ఉత్సాహంగా అడిగాడు మూర్తి.

నమ్ము నమ్మకపో - కొన్ని పేజీలు అయే టప్పటికి నేనింక ఒక్కణ్ణే కూచుని చదవ లేక పోయాను. నలుగురి మధ్యన కూచుని చదివినా భయమే! చివరికి నా పరిస్థితి ఎలా వచ్చిందంటే, పుస్తకమా వదల్లేను. అలాగని ధైర్యంగా చదవలేను."....అది కాదు మూర్తీ! ఒక్క విషయం అడుగుతాను. అంత అద్భుతపాత్ర చిత్రణ ఏమిటయ్యా? ఇలా కళ్ళల్లోకి చూస్తూ అడిగిన ప్రకాశంతో నవ్వుతూ, "పాత్ర చిత్రణ బట్టే కదా విజ్ఞులు రచయిత అంతస్థు నిర్ణయించేది?" అన్నాడు మూర్తి.

"ఏమోనయ్యా మీరచయితల గొడవాలూ విమర్శకుల అభిప్రాయాలూ మాకు తెలియవు. మాబోటి సామాన్యులకి మాత్రం నీ సాగరమధనంలోని విరూపాక్ష పాత్ర అత్యంత భయంకరగా ఉన్నాడు" అన్నాడు ప్రకాశం.

"అయితే, నా నవల నీమీద బాగా పని చేసిందన్నమాట!"

"ఒక్క నామీదే ఏవిటి? ఆ ప్లీడరు గారు లేరూ? ఎవరు సారస్వత పరిషత్తు అధ్యక్షులు! ఆయనలా విస్తుపోయారంటే నమ్ము. కాస్మా పాలిటన్ క్లబ్బు శక్రటరీ ఇటువంటి పాత్ర చిత్రణ నేనెక్కడా చూడలేదన్నారు. ఇంగ్లీషు ప్రొఫెసరు డేవిడ్ ఏమన్నారో తెలుసా?"

కుర్చీలోంచి ముందుకువంగి కుతూహలంగా "ఏవన్నారేవిటీ?" అని అడిగాడు మూర్తి.

"మిల్టన్ సృష్టించిన సేటన్‌ని కూడా మరిపిస్తున్నాడు మూర్తిగారి విరూపాక్షుడు అన్నారు."

"నిజంగా?"

"ఒట్టు.... ఆ .... ఇకపోతే ....మన మ్యునిస్‌పాలిటీ చైర్మన్‌గారు, అదే వరద రాజులుగారు...."

"ఊ....ఊ...."

"ఊళ్లో ఇంతోటోర్ని ఎట్టుకుని మనం ఊరుకోవడం ఏంటెహే? ఏపైనాసరే ఆరి నట్టుకుని మనం సనమానం సేసెయ్యాల్సిందే! అన్నారు."

మూర్తి నవ్వుతూ "కొంపదీసి అంత పనీ చేసేస్తాడేవిటి?" అని అడిగాడు.

"ఆహా!....అప్పుడే అందుకు కావలసిన సరంజామా అంతా చేస్తున్నాడు కూడా."

"ఏవిటి నన్నడగకుండానే?.... ఏమోనయ్యా నాకిలాంటి సన్మానాలూ అభినందనలూ అంటే తగని మొహమాటం-ఇష్టం ఉండదు."!

"అమ్మమ్మ! అలా అనకు .... నీకు అక్కరలేకపోయినా ఆయనకి కావాలి. ఊళ్లో ఇంత మహా రచయితని పెట్టుకుని తను మ్యునిస్‌పల్ చైర్మన్ అయిఉండీ, సన్మానసభ ఏర్పాటు చెయ్యకపోతే, రేప్పొద్దున నల్గురికీ అతను ముఖం ఎలా చూపిస్తాడూ!" అన్న ప్రకాశం మాటలకిలోపల సంతోషించి పైకి కాస్సేపు బెట్టుచేసి చివరకి బాగానే ఉంది....ఊ... సరే....' అన్నాడు మూర్తి.

"మూర్తీ! ఆలోచించినా నాకోవిషయం అర్థంకావడం లేదయ్యా! నీ జీవితంచూస్తే నా వడ్డించిన విస్తరి, గొప్పగా బతకడానికి కావలసిన అన్ని హంగులూ ఉన్నవాడివి. అటు కాలేజీలోనా 'ఓహో!' అన్న పేరు, ఇటు సంఘంలోనా అమితమైన పలుకుబడి ఉన్నతమైన స్థానమూ ఆత్యున్నతమైన గౌరవమూను. ఇటు యింట్లోనా అనుకూలవతి అయిన భార్య. ముద్దు మురిపెం గొలిపే బిడ్డలూ. ఇవికాక నీకు స్వతహాగా ఉన్న మంచితనం, సౌశీల్యం, ఉదార స్వభావం సరేసరి. ఇలాంటి మహోన్నత మైన వ్యక్తివి నువ్వు. నీ పాత్ర అయిన ఆ విరూపాక్షుణ్ణి చూస్తేనా నీచత్వం, క్రౌర్యం, జుగుప్స, భయంకర రాక్షసత్వం రూపు దాల్చినట్లున్నాడు. వెన్న

---

## మంత్రిగారి సానుభూతి

జైలు అధికారి, ఖైదీలువేసిన పూలతోటలూ, కూరల పెరడూ, అన్నీ చూపిస్తున్నాడు మినిష్టరుగారికి.

మినిష్టరుగారుఅక్కడో ఇద్దరుస్త్రీలను చూపించి "పాపం వీళ్లుకొంచం మర్యాదస్తుల్లా ఉన్నారే! వీళ్ళకు ఇక్కడికి రావలసిన ఖర్మ ఏం పట్టింది"

"ఆ కనపడేది మా క్వార్టర్సు అండి-వాళ్ళిద్దరూ నాభార్య, అత్తగారూనూ".

పూసలాంటి మనస్సు కలవాడివి యింత
క్రూరాతి క్రూరమైన పాత్రని ఎ
సృష్టించగలిగావయ్యా? నీ విరూపాక్షు
తిరిగిన ఆ హేయమైన ప్రదేశాల్ని నువ్వు
జీవితంలో ఒక్కమారైనా చూసిఉండ,
అటువంటిది ఉన్నది ఉన్నట్లుగా దాన్ని
ఎలా చిత్రించ గలిగావు?'' ఆశ్చర్యం
అడిగాడు ప్రకాశం.

మూర్తి నవ్వి "అదా నీ అనుమా
రచయిత మనస్సు ఒక విచిత్ర విర
భాస. తామరాకు నీటిలోనే ఉంటూ నీ
అంటదు. కాని ఎక్కడనుంచో వచ్చి
కాంతిచ్చటకి మాత్రం పులకరి
సూర్యకాంతిలో ఉండిఉండి జిగేల్‌మం
ప్రకాశిస్తూ వుంటుంది. ఆలాగే రచయి
మనస్సూను. లోకాన్నీ కాలాన్నీ అ
మించి పుడమికి అవ్వలి వెలుగుల్నీ
ట్లనీ క్రాంత దృష్టితో చూస్తుంది.
చేసిందీ అదే! అయిదారు సంవత్సరాల
మథనపడి, హృదయాన్ని ఘోర సంగ
రంలా చిలికి ఈ నవల రూపంగా అం
చాను. ఇది హాలహలం కాకుండా అ
తమై అందర్నీ అలరిస్తున్నందుకు చా
సంతోషం. ఇంక విరూపాక్ష పాత్ర
సంగతా? నా ఊహని ఎంతదూరం వెళ్తే
అంతదూరమూ సారించి భావనలో వి
పాక్ష పాత్రని దర్శించాను. అందరికీ
ప్రదర్శించాను. ఇలాంటి పాత్ర
సృష్టించాలంటే అనుభవమూ; అనవస
మైన పరిచయమూ అవసరం లే.
గాఢంగా ఊహించగలిగితే ఎంత
లోక సంగతినైనా కవి తన మనోదృష్టి
చూడగలడు'' గంభీరంగా సమాధా
ఇచ్చాడు.

"నువేం చెప్పు....ఏమైనా ఇది చా
కష్టమైన పని అని నాఉద్దేశం....అ....
గోఎవరోతలుపుకొడుతున్నారు....మ్యున్సి
పల్ చైర్మన్ వరదరాజులుగారిలా ఉం.
నీతో సన్మానం సంగతి ప్రస్తావిద్దాం
వచ్చి ఉంటారు ..... నువ్వేం కాదనకు సుమా....ఆ....వస్తున్నానండి-వస్తున్నా''

"సన్మానం! అహ్హహ్హ...నాకు సన్మానం ఊ....నాకు ఎంతటి మహోన్నత మైన గౌరవాన్ని అందించావు విరూపాక్షా!.... నువ్వు నాకు ఎంతటి ఔన్నత్యాన్ని తీసుకు వచ్చావయ్యా! నీకు నేను సర్వదా కృతజ్ఞుణ్ణి విరూపాక్షా."

"ఊ...."



ప్రొఫెసర్ మూర్తి ఉలిక్కిపడ్డాడు. 'ఊ' అని తనకి సమాధానం ఇచ్చిందెవరు? ఆ గొంతుకేదో గంభీరంగా ఉందే? ఎవరిది అది? ఎవరున్నారీ గదిలో భీతితో చుట్టూ కలయజూశాడు. ఎవ్వరూ కనిపించ లేదు. టేబిల్‌మీద సాగర మధనం వలన తాలూకు పేజీలు మాత్రం గాలికి కదులుతూ కనిపించాయి. నవ్వుకున్నాడు.

లేచి, గాలికి పేజీలు చిరిగిపోకుండా పుస్తకంమీద ఏదైనా ఒత్తు పెడదాంఅని ఆటు కదిలాడు!

"ఆగు!" మేఘ గర్జనలా వినిపించింది.

మూర్తి గుండె ఒక్కమాటు ఆగినట్లయింది. నిస్తేజుడై ఉండి పోయాడు. కొంచెంసేపటికి దిటవు తెచ్చుకొని ఇటూ అటూ చూసి ముందుకి కదలబోయాడు.

"నిన్నే!....ఆగు"

కంఠంలోని ఆ భయంకర మైన కాఠిన్యం వినేసరికి మూర్తి పై ప్రాణాలు పైకి పోయాయి. ఆగిపోయాడు భయంతో వణికి పోతూ నెమ్మదిగా తనలోతను అనుకున్నాడు 'ఎటుచూసినా ఎవరూ కన్పించరు మనిషి కన్పించకుండా మాట వినిపిపిచడం ఏమిటి? ఎవరీ వ్యక్తి?' తనలో అనుకున్న ఈ మాటలు ఎలా వినిపించాయో ఏమో-

"ఎవరినా?" అని సమాధానం,దాంతోకలిసి పిడుగుపడ్డట్టు పెద్ద వికటాట్టహాసం వినిపించింది. రక్తప్రసరణ స్తంభించినట్లైంది మూర్తికి. ఒళ్ళంతా భయంతో వణికిపోసాగింది. "ఇదెక్కడి నవ్వు గుండెలు పగిలిపోయేలాగ?''

ఆ నవ్వు యింకా భయంకరంగా మారింది.

భయంతో తడబడుతూ ఓ అదృశ్య వ్యక్తీ! దయచేసి ఆపు చెయ్యి ఆ నవ్వు. నేనింక వినలేను'' అన్నాడు మూర్తి.

"అవును వినలేవు కానీ వినిపించ గలవు. హ్హా....హ్హా....'' అంటూ ఆ నవ్వు ఓ భయంకరమైన ఓ గాలి విసురులావచ్చి మూర్తికి తగిలింది. చూస్తే గదిలో మూల సాగరమధనం నవల లోంచి బయలుదేరి చూరుదాకా వ్యాపిస్తూ దట్టమైన పొగ లేస్తోంది. ఆపొగలోంచి స్పష్టాస్పష్టంగా మహా భయకరమైన ఓ రాక్షస రూపం వికటాట్టహాసంచేస్తూ కనిపించింది మూర్తికి.

భయంతో గిట్ట కరుచుకుపోయి గోడకి ఆ మట్టునే జేర్లాపడిపోయాడు మూర్తి.

చూస్తూన్న కళ్ళల్లో కాంతిలేదు.

శరీరంలో చైతన్యంలేదు.... ప్రాణం లేదు.

స్థాణువులా ఉండిపోయిన మూర్తితో "ఏం ప్రొఫెసర్! నన్నింకా పోల్చుకోలేదా?'' అంది ఆరూపం:

చాలాసేపటికి అతి ప్రయత్నం మీద ధైర్యం చిక్కబట్టి తడబడుతూ నీరసంగా అన్నాడు "ఎప్పుడైనా చూస్తేకదా పోల్చుకోడానికి?''

"అయినా నేనెవరినో ఒక్కసారి నీ హృదయాన్ని అడిగిచూడు'' అంది రూపం.

"పరిహాసమా?'' అన్నాడు మూర్తి కొంచెం కోపంతో.

"పరిహాసం కాదు ప్రొఫెసర్‌గారూ పరమ సత్యం! మీరు కవి బ్రహ్మలైతే నేను బ్రహ్మమానస పుత్రుణ్ణి.''

''అంటే........?'' అర్ధోక్తిలో ఆగి పోయాడు మూర్తి.

''అంటే....నీ హృదయంలో ...్మం చాను. నీ ఊహల్లో పెరిగాను. నీ ...రని కోరికల తోటే బలం చేసుకున ...ను. నన్ను సృష్టించిన నీవు....''

''ఏమిటీ? నిన్ను నేను సృష్టించ...?''

''అవును!''

''పరిహాసం ఆడుతున్నావా?'' ...ళ్ళీ అన్నాడు మూర్తి.

''హుం లోకంతో పరిహాసం అడ డానికి నేను ప్రొఫెసర్ మూర్తిని ...ను. నీకు మనస్సులో ఒకటి, మాటల్లో ఇ...ోటి చేతల్లో మరోటి — మరి నాకో! ...ంతా ఒక్కటే అందుకే లోకానికి నే...ంటే భయం నువ్వంటే భక్తీ.

''నువ్వు?....ను....వ్వు....?''

''అవును నేనే! ఎవరి పేరైతే ...చ్ఛ రించడానికి భయపడుతున్నావో, ...వరు కాకుండా ఉంటే బాగుంటుంది అని ...ను కుంటున్నావో ఆ విరూపాక్షుణ్ణి నేనే .... హహ్హహ!''

పిడుగు పడ్డట్టు మూర్తి ని...్లుడై పోయాడు.

గజ గజ వణకిపోతూ నె...ిగా 'ను....వ్వా?' అన్నాడు దాంతో ఆ...రూ పాక్ష రూపం గుండెలవిసేలా నవ్వి...ది.

''విరూపాక్షా!''

''ఏం? అలా విస్తుపోతావేం?''

''ఎంత భయంకరంగా ఉ...వు నువ్వు?''

''నీ ఊహల్లో నేనిలా లేనా?''

''నా ఊహా చిత్రం ఇంత భీ...ంగా లేదు. ఇంత భయానకంగానూ, జు...ప్సా కరంగానూ నేనెప్పుడూ ఊహించ...,''

''కుడిచేత్తో అవహ్యంగా ...ంచి ఎడం చెయ్యెత్తి ఎంత ...హే య ...గా ఉన్నావు అని గేలి చేస్తున్నావు ...పసి కందుల్ని చంపే పరమనీచుడూ, ...ార్యా




మిత్రుల్ని ద్రోహంచేసే మహావంచకుడూ, పరులశోకంలో ఆనందాన్ని చూసే పశు ప్రాయుడూ ఇంతకంటే ఏం అందంగా ఉంటాడు?''

''విరూపాక్షా!'' బేలగా అన్నాడు మూర్తి.

''ఇవన్నీ చెబ్తూఉంటే నిన్ను దెప్పు తున్నట్లనిపిస్తోంది కదూ? నువ్వు చేసిన రూపకల్పన ఇది నువ్వు సృష్టించిన పాత్రని నేను. స్వస్వరూపంలో కనిపిస్తే యిలా కంగారు పడతావేం?''

''కంగారు కాదా! కేవలం కల్పితమైన పాత్రలు పుస్తకాల్లో మాత్రమే నిలిచి ప్రజలకి ఆనందాన్నియ్యాలి. ఊహల్లోనే అస్థిత్వం ఉండవలసిన మీరుమనుష్యుల్లాగ చైతన్యమూర్తులయితే....''

''కాక ఏం చేస్తాం? మీ రచయితల్లో కొందరు మమ్మల్ని పాత్ర మాత్రంగానే సృష్టించడంలేదు. మాటవరసకి నువ్వేం చేశావు? ఎన్ని రాత్రులు మేలుకొని ఎన్ని రకరకాలుగా నా గురించి ఊహించి ఎంత శ్రమపడ్డావు? నీ శక్తి అంతా ధారపోసి నన్ను రక్తమాంసలమైన పాత్ర గా సృష్టించి ప్రాణప్రతిష్ఠ చేశావు. దాంతో ఊహల్లో ఊగులాడే విరూపాక్షుడు అస్థి త్వాన్ని పొంది మనుష్యుల మధ్యకి వచ్చాడు. వాళ్ళ హృదయాలలో చోటు చేసుకుంటున్నాడు-ఇదంతా చెబుతూంటే బాధగా ఉంది అవునా?

''బాధకాదు-భయం.''

వికటంగా నవ్వి ''భయమా? అవును భయమే మరి-నువ్వు ఒట్టి పిరికివాడివి, అసలు దీనికంతకీ కారణం నీలో ఉన్న పిరికితనమే, ఏం అలాచూస్తావు? నువ్వు పిరికివాడవుకావా? నిజంచెప్పు నువ్వు నా దగ్గరేం దాచలేవు. లోకాన్ని మోస గించినట్లే అనుకున్నావా నన్నుకూడాను? నేనెవరనుకున్నావు?.... నీ హృదయానికి ప్రతిరూపాన్ని.

''నువ్వా?.... నువ్వు?.... హుం!.... నీచకృత్యాలూ నికృష్ట భావాలూ ఉన్న నువ్వు విద్యావివేకాలూ మంచీ మర్యాదా. సంఘంలో విశేషగౌరవం ఉన్న నాకు ప్రతిరూపానివా.''

''లోకంతో మాట్లాడినట్లే నాతో కూడా మాట్లాడకు మూర్తీ! అసలు నే నెవరు? నీ ఊహలలోంచీ, నీ హృదయం నుంచి పుట్టినవాడనే కదా! నికృష్టమైన




భావాలూ నీచాభిప్రాయాలూ కనీసం నిద్రాణమైన స్థితిలోనైనా నీలో లేకుండా ఉంటే నన్ను సృష్టించ గలిగేవాడివా? పసికందుల మెత్తని కుత్తుకలు సరదాగా పిసికివేయాలనీ కడుపునిండా మద్య మాంసాలు సేవించాలనీ, ఒళ్ళుతెలియని స్వేచ్ఛామయమైన పశు జీవితాన్ని అనుభవించాలనీ, పిత్రా ఎందరి జీవితాలో నాశనం చేయాలనీ''

''ఆపుచెయ్ నీ ధోరణి!''

''చెప్పనీయ్! ఈ కోరికలన్నీ బాహాటంగా తీర్చుకోడానికి నీకు వీలులేదు. సంఘం, మర్యాదా, నాగరికతా, సంస్కృతి ఇవన్నీ నీకు అడ్డువచ్చాయి. వాటినికాదని నీ కోరికలు తీర్చుకోడానికి ధైర్యంలేక, ఈ నవల రాసి, నన్ను సృష్టించి నా పాత్ర ద్వారా నీ సరదాలన్నీ తీర్చుకొన్నావు.''

''ఇంక నేను వినలేను'' గట్టిగా అరిచాడు మూర్తి.

''నీలోని కాంతిమయమైన భావాలన్నింటికీ నువ్వు ప్రతినిధివైతే నీలోని తమోమయమైన ఉన్న తీరని కోరికలన్నింటికీ నేను ప్రతిరూపాన్ని.''

"విరూపాక్షా!"

"మసిబొగ్గులు నా నెత్తిన! మాణి క్యాలు నీ మకుటాన్న-నమ్ము ఈఽ ంచిన నోటితోనే అందరూ నీ కీర్తి తాలు పాడుతూంటే ఆనందిస్తున్నావు ఆత్మ వంచకుడా!"

"విరూపాక్షా!"

"నీవు వచ్చింక ఆపలేవు. నీ తులు దాటి వచ్చేశాను. నాకు మహాశక్తిని ప్రసా దించావు. ఆ శక్తితో ఇదే నేను ోకం మీదకి విజృంభించి ఉరుకుతున్నా- ంకే శక్తి ఆవలేదు" — విరూపాక్ష ాపం కదిలింది.

"నీవల్ల లోకం సర్వనాశనం అవు తుంది."

"కావచ్చు."

"నేనందుకు అంగీకరించను."

"నెరివారా అంగీకరించక సృష్టి ప్పుడు చెయ్యగలిగిందేవిటి?"

"ఈ నవల విప్పుడే చింపేస్తా "


"హహ్హహ! అచ్చయిన రెం వేల కాపీలో?"

"అన్నింటినీ చేర్చి నిప్పంటిం స్తా."

"ప్రకాశాల్ని అంటిస్తే ఏమయ ట్టు? ఇప్పటికే ఎంతమందో చదివేశారు. ందరి హృదయాల్లోనూ విరూపాక్షుడు ప్ర ంచే శాడు. నీ గుండెల్లో జనించిన రూ పాక్షుడు ఇప్పుడువిశ్వవ్యాప్తమైపో డు. ఇంక నా విలాసాలు నే ప్రారంభిస్తే."

"విరూపాక్షా: ..విరూపాక్షా!"

"ఇంక నీతో నాకు మాటలనవ రం. ఇదే నేను విజృంభిస్తున్నాను చూస ా!.. అదుగో!....ఉయ్యాల్లోపడుకుని ల న్ని మరిచి నిద్రపోతున్న నీ కొడుక ోచే నా పనిని ఆరంభిస్తాను" అంటూనే రూ




పాక్ష పాత్ర పొగలో లీనమైపోయిగాలిలో పల్చగా కలిసిపోయింది.

నిర్జీవ ప్రతిమలాగ ప్రొఫెసర్ నిలబడి పోయాడు.

హఠాత్తుగా పెద్ద పిడుగు పడినట్ల యింది.

దాంతోనే పక్కనున్న ఉయ్యాలలోని పసివాడు ఒక్కమాటుగా కెవ్వన కేకవేసి చటున ఆగిపోయాడు.

ఆ తర్వాత మృత్యు భయంకరమైన నిశ్శబ్దం,

అగ్ని జ్వాలలా లేచాడు మూర్తి. "ఆఁ! ...ఏమిటీ!....విరూపాక్షా!....ఏమిటి నువ్వు చేసినపని? దుర్మార్గుడా! ఉండు.... నీ పీక పిసికి చంపేస్తా....నీకింతే శిక్ష!... చచ్చావా? ...ఊఁ....చచ్చావా.... చచ్చావా లేదా?"

* * *

అప్పుడే ప్రవేశిస్తూన్న ప్రకాశం, కంగారుగా దగ్గరికి వచ్చి "అయ్యో.... అయ్యో....మూర్తీ....ఏమిటిది?" అంటూ గట్టిగా అరిచాడు.

"చచ్చావా .... చావు!" అంటూ తన గొంతుని తానే రెండుచేతుల్తోటీ గట్టిగా పిసుక్కుంటున్న మూర్తి చేతులు రెండూ బలవంతాన విడిపించి "మూర్తీ మూర్తీ" అంటూ కంగారుగా అతని భుజాలు కుదుపుతూ లేపాడు ప్రకాశం,

కాస్సేపటికి ఆయాసం తగ్గి సేదదేరి కళ్ళు తెరిచాడు ప్రొఫెసర్ మూర్తి. తెల్ల బోయి ప్రకాశాన్ని చూశాడు.

"అదేవిటి అలా చూస్తున్నావు? నేను-ప్రకాశాన్ని ఏమైంది నీకు?" అంటూ ఆదుర్దాగా అడిగాడు ప్రకాశం.

మూర్తి నెమ్మదిగా లేస్తూ "నేనా....? నా....కా....?....అవును.... ఏమైంది?" అంటూనే పక్కకి తిరిగి చూశాడు కంగా రుగా.

దగ్గర్లో ఉయ్యాల్లో పదినెలల కొడుకూ గాలికి కదులుతూన్న గిలకలు చూసి కిల కిలా నవ్వుతూ ఆడుకుంటూ కనిపించాడు.

దాంతో "హమ్మయ్య" అని భారంగా శ్వాసవదిలి, తనకేసి గుడ్లప్పగించి చూస్తున్న ప్రకాశాన్ని చూసి, "కంగారు పడకు...ఏంలేదు .... ఇంతకీ ఎంతసేప యింది, వచ్చి నువ్వు?" అంటూ ఆలో చిస్తూ పడకకుర్చీలోంచి నవ్వుకుంటూ లేచాడు ప్రొఫెసర్ మూర్తి. ✱